# మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | ఫిబ్రవరి 26 | 2023 | పేజీలు 11




రాప్తాడు నియోజకవర్గంలో

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కుటుంబ సాధికార సారధుల బాధ్యత కీలకమైనది

రూరల్ మండల నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచనలు

మిగతా 10 ▸▸



ప్రతిపక్ష నేతంటూ నిర్దాక్షిణంగా ఇల్లు కూల్చివేత

# అధికార దౌర్జన్యం !

## అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ ఊబిచర్ల

- తలారి ఓబులేసు ఇంటిపై రెచ్చిపోయిన గుండాలు..
- సంబంధమే లేదన్నట్లుగా తెదేపా ముఖ్యులు
- బీరువాలు పగలగొట్టి మరీ డాక్యుమెంట్లు, బంగారు, నగదు అపహరణ...
- ముఖ్య నేత పిలుపుతో ఓ తలారి పై అక్రమ కేసులు
- ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

అనంతపురం ఫిబ్రవరి 25, మనం న్యూస్ :

మానవత్వం మంట కలిసింది. లేని వారిపై ఉన్న వారు చేస్తున్న దాదాగిరి రోజురోజుకు పెరిగిపోతుంది. అందులోనూ అధికారమే అండగా ఓ నేత చేస్తున్న ఆగడాలు రోజురోజుకు శ్రుతిమించుతున్నాయి. ఈ అగ్రవర్ణాల అధిపత్య పోరులో బీసీ కులానికి చెందిన ఓ తలారి నిలువ నీడ లేకుండా కోల్పోయాడు. కేవలం ఆయన ఒక ప్రతిపక్ష తెదేపాకు సానుభూతిపరుడు అన్న కారణంగానే ఈ అమానుషం చోటుచేసుకుందని స్థానికులు పదవి విరుస్తున్నారు.

09

మిగతా 11



## పుట్టపర్తి టిడిపి టికెట్ బీసీలకే?

- నియోజకవర్గంలో లక్షకు పైగా ఓటు బ్యాంకు ఉన్న బీసీలు
- వడ్డెర్లకు కేటాయించే ఆలోచనలో టిడిపి అధిష్టానం!
- టికెట్ రేసులో వడ్డెర సామాజిక వర్గం నుంచి వడ్డే వెంకట్

11





మిగతా 9

## పెన్నానది కేంద్రంగా... రెచ్చిపోతున్న "ఇసు'కాసు'రులు" !!



## వైసీపీ ఇసుక దాహానికి... రైతులు ఆత్మహత్య చేసుకోవాలా !

# పీవీకేకే డిప్లొమా కళాశాలలో ప్రాంగణ నియామకాలు



## 59 మంది ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

స్థానిక రుద్రంపేట పీవీకేకే డిప్లొమా కళాశాలలో శనివారం డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రై.లి. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 59 మంది పీవీకేకే డిప్లొమా విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంగణ నియామకాలను పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు నిర్వహించమని, అంతర్జాతీయ ప్రఖ్యాత ఎయిర్ కండీషన్ ల తయారీ సంస్థ అయిన డైకిన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నియామకాలను నిర్వహించామని, డిప్లొమా అన్ని విభాగాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారని, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థల ద్వారా ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి డా.భాను కిరణ్ మాట్లాడుతూ.. రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్ అనంతరం మొత్తంగా 59 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిని డైకిన్ సంస్థ యొక్క తిరుపతి సమీపంలోని శ్రీ సిటీ విభాగంలో డిప్లొమా ఇంజినీర్ ట్రైనీలుగా నియమిస్తారని, వార్షిక వేతనం 2 లక్షలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ వైభవ్, సంస్థ డిప్యూటీ మేనేజర్ అరుణ్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ అన్బాజ్ హొగన్, ఇనాల్డ్ సైబీట్, ముత్తు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు..

## వృద్ధాశ్రమంలో వంద మందికి దుస్తులు పంపిణీ



**అనంతపురం, ఫిబ్రవరి 25 మనం న్యూస్:**

వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దలవాయి వెంకటరమణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం పుట్టపర్తి పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో 100 మందికి దుస్తులు పంపిణీ చేశారు. దలవాయి కుటుంబ సభ్యులకు, వడ్డెర సంఘం నాయకులకు నిరాశ్రయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, కోశాధికారి దలవాయి పెద్దమారెప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపిటి కృష్ణమూర్తి మాట్లాడుతూ... వడ్డెర సంఘం ఆధ్వర్యంలో దీన స్థితిలో ఉన్న అనేక మందిని ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. రాజకీయ పార్టీలు కూడా వడ్డెర సామాజిక వర్గం అత్యధికంగా ఉన్న పుట్టపర్తి కదిరి తదితర నియోజకవర్గాల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాజ్యాధికారం ద్వారానే అనగారిన వర్గాలు అభివృద్ధి మార్గంలో ముందుకెళ్తాయన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలు వడ్డెరల పట్ల సానుకూలంగా వ్యవహరించి సముచిత స్థానం కల్పించాలనివారు కోరారు. కార్యక్రమంలో పుట్టపర్తి పెద్దమారెప్ప, గంగులప్పా శ్రీరాములు, సాయి, అనంతపురం యువజన అధ్యక్షులు దలవాయి వెంకటేష్, ఓడి చెరువు మస్తానమ్మ, పెద్ద సంఖ్యలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో సస్యభారత్

**అనంతపురం ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**





స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్స్ బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన సత్య భారత్ పై విహారయాత్ర ఎంతో ఉత్సాహంగా జరిగింది. శ్రీ చైతన్య ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి.. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు ఎలా కాపాడాలి.. ఎలా రక్షించాలి.. వాటి వల్ల మనకు కలిగే లాభాలు ఏమి అనే అంశాలను వివరించారు. అలాగే నాటిన ప్రతి మొక్కకు నీళ్లు పోసి సంరక్షించాలన్నారు. చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని తెలియజేశారు. వృక్షో రక్షిత రక్షితః అనే నిదానాన్ని నినదించారు. అనంతరం రేగులకుంట గ్రామంలో గల వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని పాఠశాల సిబ్బంది విద్యార్థులు సందర్శించి అక్కడ ఉన్న చింత, దానిమ్మ, అరటి, చిని పండ్ల గురించి వ్యవసాయ పరిశోధనా బృందంతో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యవసా య పరిశోధనలో భాగంగా ముఖ్య ంగా చిరుధాన్యాల గురించి వరి, గోధుమ, సజ్జ, జొన్న, రాగి, వేరు శనగ తదితర వాటి గురించి అనంతపురం ఏఆర్ఎస్ హెడ్ సైంటిస్ట్ ప్రిన్సిపల్ డాక్టర్ సహదేవరెడ్డి తెలియజేశారు. అలాగే ప్లాంట్ బ్రీడింగ్ ఎస్ఆర్ సైంటిస్ట్ సి.వి చంద్రమోహన్ రెడ్డి తన విలువైన సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కలిసి ఒక్కొక్కరు ఒక్కో విధంగా చిరుధాన్యాల యొక్క విలువలను ఆహార పదార్థాలను తయారు చేసే ప్రదర్శించారు. ప్రిన్సిపల్ షమీనా ఖాన్, అకడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ షమినా, డీన్ సత్యనారాయణ, సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగల కట్ట పునర్వ పూజలు

**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 25:** మండల కేంద్రం లోని సచివాలయ సమీపంలో శనివారం వేద పండితులు నాగేంద్ర స్వామి ఆధ్వర్యంలో నాగల కట్ట పునర్వ పూజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని లక్ష్మప్ప స్వామి తండ్రి శామప్ప స్వామి గత 70 సంవత్సరాల క్రింతం నాగల కట్టను నిర్మించారని నాగల కట్ట సితిలావస్తికి చేరుకోవడం తో లక్ష్మప్ప స్వామి కుటుంబ సభ్యులు పుననిర్మాణం చేపట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు. తొలిత నవ గ్రహాల పూజ, కలిశ స్థాపన, హెూమాలు, మహా మంగళ హారతితో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వేద పండితులతో పాటు లక్ష్మప్ప స్వామి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదలకు అన్నదానం

**అనంతపురం, ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కీ'శే' జూటూరు కేశవరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా వారి సతీమణి చంద్రకళ, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారన్నారు. మన మధ్య లేని వ్యక్తుల గుర్తుగా అన్నదానం చేసి పేదల ఆకలి తీరిస్తే దేవుని సేవతో సమానం అన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు పేదలకు అన్నదానం చేయాలని ఆమె కోరారు. నిరాదరణ నిస్సహాయ మహిళల కోసం పుట్టినిల్లు ఆశ్రమం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లీశ్వరి, ఓబులపతి, సుబ్రమణ్యం, కిష్టప్ప, సుబ్బారావు, బాలరాజు, నల్లప్ప పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో కమ్మూరి నాగరాజు

**అనంతపురం, ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

విదేశాలలో పలు ఉద్యోగాలు నిర్వహించిన కమ్మూరి నాగరాజు రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాసనమండలిలో తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవకు నా జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. గత నాలుగైదు నెలలుగా ఉమ్మడి కర్నూలు అనంతపురం కడప జిల్లాలో నుంచి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు పట్టబద్రులు అన్ని వర్గాల ప్రజలు చూపుతున్న విశేషమైన ఆదరణ ఎనలేనిదని పేర్కొన్నారు. మార్చి 13న జరగనున్న పోలింగ్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీందర్ రెడ్డికి మద్దతుగా సోదరుడు శివారెడ్డి ప్రచారం...



**గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెన్నపూస రవీంద్ర రెడ్డికి మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి వేయించి గెలిపించాలని రవీంద్రారెడ్డి సోదరుడు వెన్నపూస శివారెడ్డి గోరంట్ల బాలుర పాఠశాల, పట్టణంలోని కాలేజీలు ప్రభుత్వ కార్యాలయాల్లో వెన్నపూస రవీంద్ర రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నపూస శివారెడ్డి నిజాముద్దీన్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించండి

## - ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల డిమాండ్



**రాప్తాడు, మనం న్యూస్. (ఫిబ్రవరి 25) :**

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం హంపాపురం గ్రామ సర్వే నంబర్ 226-3 నందు జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ నక్సలైట్ ఎల్లన్న (నాగరాజు)కు ప్రభుత్వం పునరావాస పథకంలో భాగంగా జీవనోపాధి కోసం వ్యవసాయ భూమికి డీ.పట్టా మంజూరు చేశారు. ఈ భూమి పూర్తిగా అసైన్డ్ మెంట్ లాండ్ అయితే ఆ గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వెనక భాగంలో భూమి ఉన్నందున గ్రామానికి చెందిన అగ్రకులాల వారు కొంతమంది దళితులు అనే వివక్ష తో ఆ భూమిలోకి రానివ్వకుండా సాగులో కి వెళ్ళిన ప్రతిసారీ అడ్డుకుంటున్నారు. చంపుతామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అన్ని రకాల వర్జినల్ డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ డీ- పట్టా,పాస్ బుక్, 1బిఅడంగల్ బ్యాంక్ నందు క్రాప్ లోన్, ఇటీవల కాలంలో గౌరవ సివిల్ అడిషనల్ కోర్టు నందు డిగ్రీ కూడా అయినప్పటికీ భూమిలోకి రాకుండా మాదిగలకు మీకెందుకు రా భూములు అని అడ్డుకుంటున్నారు. కావున మండల అధికారులు, పోలీస్ ప్రొటెక్షన్ కల్పించి దళిత కులానికి చెందిన నాగరాజు కు న్యాయం చెయ్యాలని మండల తహశీల్దార్ని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు డా. చెన్నోల తిరుపాలు,జిల్లా కో కన్వీనర్ మెచ్చిరి జయ ప్రకాష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలా వీరా మరియు ఎంఆర్పిఎస్ శింగనమల నియోజక వర్గ బండారు చంద్రా ఎస్సీ ఎస్టీ ఫోరం వంశీ కృష్ణ,రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు సాకే బాల నాగేంద్ర వివిధ ఎ స్సీ ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అరటి చెట్లు దగ్ధం.





**నార్పల ఫిబ్రవరి 25(మనం న్యూస్ )**

నార్పల మండల పరిధిలోని గడ్డంనాగేపల్లి గ్రామానికి చెందిన చిన్న నారాయణ, ఆనంద ప్రసాద్ సాగు చేసిన ఆరు ఎకరాల అరటి చెట్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. చేతికొచ్చిన అరటిపంటతోపాటు డ్రిప్ పైపులు, మోటార్ వైరు కూడా పూర్తిగా కాలిపోయాయి. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. దాదాపు రూ.12 లక్షల మేర పంట నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు.



# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి

## - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

**మడకశిర,ఫిబ్రవరి 25,మనంన్యూస్:**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాల్సిందిగా కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి కోరారు.శుక్రవారం ఆమె మడకశిర నియోజక వర్గంలోని గుడిబండ, అమరాపురం, అగళి, రొళ్ల, మడకశిర మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పలు పాఠశాలలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎపిలో సంక్షేమం, సమానతల దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో పశ్చిమ రాయలసీమ అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిఎఫ్ అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్,డివిజన్ నాయకుడు మారుతి,అమరాపురం ఎంపీపీ ఈరన్న,జడ్పీటీసీ స్వారక్కపిఆర్ మూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణ మూర్తి,వైసిపి నాయకులు అంబరీష్, నాగరాజు, అగళి ఎంపీపీ రేణుక కామరాజు,తదితరులు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంనకు పిసిసి చీఫ్ లతో మాజీ మంత్రి రఘువీరా మంతనాలు

**మడకశిర,ఫిబ్రవరి 25,మనంన్యూస్:**



ఎపి,తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి చేపట్టాల్సిన చర్యలపై ఎపిసిసి, టిపిసిసి చీఫ్‌లు గిడుగు రుద్రమరాజు, రేవంత్ రెడ్డిలతో మాజీ ఎపిసీసీ చీఫ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి ప్రత్యేకం గా సమావేశమై రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి తీసుకోవాల్సిన చర్యలుపట్ల మంతనాలు జరిపారు.ఛత్తిస్ గడ్ లోని రాయ్ పూర్ లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 85వ ప్లినరీ సమావేశాలకు హాజరైన వారు విరామం సమయంలో సమావేశమై పలు అంశాలపై సుదీర్గంగా చర్చించుకున్నట్లు సమాచారం. పార్టీ అభివృద్దే ద్యేయంగా ఇకనుంచి ప్రజల్లోకి వెళ్లేందుకు సన్నద్ధం అయ్యేందుకు త్వరలోనే ప్రణాళిక తయారు చేసేదిశగా వారి సమావేశంలో ప్రదానంగా చర్చించుకున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెల్సింది.



# శ్రీ మహా భక్త కనకదాస సేవా సంఘం కాలమాన క్యాలెండర్ ఆవిష్కరణ...

**గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్**

గోరంట్ల మండలం శ్రీ మహా భక్త కనకదాస సేవా సంఘం 2023వ సంవత్సరపు కాలమాన క్యాలెండర్ శనివారం ఉదయం మండల పరిధిలోని వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భూదలింగేశ్వర స్వామి సన్నిధిలో గోరంట్ల మండలం శ్రీ మహా భక్త కనకదాస సేవా సంఘం కమిటీ సభ్యులు గౌరవాధ్యక్షులు వెంకటేష్, అధ్యక్షులు డెంటల్ డాక్టర్ గిరిజా ప్రసాద్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి క్రిష్టప్ప, సెక్రటరీలు డాక్టర్ తేజ, మహేంద్ర, ట్రెజరర్లు రాము, దేవానంద తదితర కమిటీ సభ్యులు మరియు గ్రామకురువ కుల సోదరులందరూ తో కలసి శ్రీ భూదలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ మహా భక్త కనకదాసు సేవా సంఘం 2023వ సంవత్సరపు కాలమాన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర, ఈశ్వర, అస్వర్థప్ప, శ్రీరాములు,శివ, అశ్వర్థ నారాయణ,శేఖర, మల్లికార్జున, సురేష్, శ్రీనివాసులు, మల్లికార్జున తదితర కమిటీ సభ్యులు మరియు పెరుమాళ్ళ పల్లి కురువ కుల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండవరోజు ప్లినరీ సమావేశంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర,ఫిబ్రవరి 25,మనంన్యూస్:**



ఛత్తిస్‌గడ్ లోని రాయ్‌పూర్‌లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 85వ ప్లినరీ సమావేశంలో భాగంగా రెండవ రోజైన శనివారం మాజీ మంత్రి రఘువీరారెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, కెటి శ్రీధర్ తదితరులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం నూటికి నూరు శాతం సక్రమంగా అందాలి....



**గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్**

మండల పరిధిలోని పలు అంగన్వాడి సెంటర్లలో వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం అమలుపై సిడిపిఓ రెడ్డి రమణమ్మ పరిశీలించి నూటికి నూరు శాతం అందేలా చూడాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో సిడిపిఓ రెడ్డి రమణమ్మ సూపర్వైజర్ సునీత భాయ్ తో కలసి రికార్డులు పరిశీలించి, అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు పిల్లలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషక పథకం లో భాగంగా అందిస్తున్న పౌష్టికాహారాలను నూటికి నూరు శాతం సక్రమంగా అందేలా చూడాలని, అంతేగాక వైయస్సార్ యాప్ లో హాజరు శాతము అనిమికి మదర్స్ గురించి గ్రోత్ టి హెచ్ ఆర్ పంపిణీ గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్నీ సక్రమంగా నిర్వహించి వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందిస్తున్న పోల్చకరం ఎలాంటి ఒక్కలు లేకుండా అంగన్వాడి సిబ్బంది అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ తో పాటు సూపర్వైజర్ సునీత భాయ్ సుభద్ర అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎచ్ కె ఆర్ సైనికుడు రఘు జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసిన సమాజాసేవకుడు హలుకూరు కాంతారాజు

**అమరాపురం,ఫిబ్రవరి 25,మనంన్యూస్:**



ఎచ్ కె ఆర్ సైనికుడు హలుకూరు గ్రామానికి చెందిన దళితుడు రఘు జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా సమాజ సేవకుడు, కుంచిట వక్కలిగ సముదాయం నాయకుడు, వైసిపి నేత హలుకూరు కాంతారాజు కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎచ్‌కెఆర్ సైనికులు, టీం సభ్యులు, యూత్స్ తదితరులు పాల్గొని రఘు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తనకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదములు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎచ్‌కెఆర్ టీం నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హెచ్ లింగారెడ్డి సేవలో ఎంతో గొప్పవి.



**బళ్లారి, ఫిబ్రవరి 25, మనం ప్రతినిధి.**

కురుగోడు మాజీ శాసనసభ్యుడు, స్వర్గీయ హెచ్ లింగారెడ్డి సమాజ సేవలో ఎంతో గొప్పవని, రాఘవ కళామందిరం గౌరవ అధ్యక్షుడు కనుగోలు చెన్నప్ప పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి రాఘవ కళామందిరం,అమృత మహోత్సవాలు, హెచ్ లింగారెడ్డి 47వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం లింగారెడ్డి భావ చిత్రానికి పూలమాల వేయడం ద్వారా ప్రారంభించి మాట్లాడారు. శాసనసభ్యుడుగా ఎన్నికైన హెచ్ లింగారెడ్డి, పేద ప్రజల కోసంఎంతో శ్రమించారన్నారు. ఈ భాగంలోని పేద కుటుంబాల ఉపాధి కోసం అల్లిపురం వద్ద దారం మిల్లు ఏర్పాటుకు, అలాగే జనతా బజార్ ఏర్పాటుకు శ్రమించాలన్నారు. సాంస్కృతిక రంగంపై ఉన్న ఆసక్తితో రాఘవ కళామందిరం అభివృద్ధికి తన వంతు పాత్రను ఉత్తమంగా పోషించారన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా, బార్ అసోసియేషన్అభివృద్ధికి, లింగారెడ్డి కృషి చేశారన్నారు. లింగారెడ్డి నడిచింది బాట నేటి యువతకు ఆదర్శనీయంగా వివరించారు. అనంతరం కార్యక్రమంలో హవల్దార్ రఘునాథ సరోజ సంగీత విద్యాలయం వారిచేసంగీత ప్రదర్శన,గోవాడ క్రియేషన్స్ అసోసియేషన్,హైదరాబాద్ వారిచేగోవిందరాజులు నాగేశ్వరరావు రచన దర్శకత్వంలో,నెట్టింటి బాగోతం,అన్న తెలుగు సామాజిక నాటక ప్రదర్శన జరిగింది. కార్యక్రమాలలో సంఘం అధ్యక్షుడు కే కోటేశ్వరరావు ఉపాధ్యక్షుడు రమేష్ గౌడపాటిల్, హెచ్. విష్ణువర్ధన్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్ ప్రకాష్, కోశాధికారి కి ధనుంజయ, జి ప్రభాకర్, గోపాలకృష్ణ, ఏజెన్సీ రమణప్పలతో పాటు పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.

# మండలమేదైన ప్రజా సమస్యల పరిష్కారానికే నిరంతరం కృషి.

**- యువత మహిళా తాహసిల్దార్ జి.సౌజన్య లక్ష్మి వెల్లడి.**

**హిందూపురం రూరల్ మనం న్యూస్ ఫిబ్రవరి 25**



ప్రజా సమస్యలను తక్షణమే పరస్కరించ దిశగా విధులు నిర్వహించడమే తమ తక్షణ కర్తవ్యమని ఇదే ధ్యేయంతో ఎ మండలంలో విధులు నిర్వర్తించిన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన యువ మహిళా తాహసిల్దార్ (యఫ్ఎసి) జి. సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆమెను కొంతమంది విలేకరులు శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో ఆమెను పలుకరించిన సంధర్భంగా ఆమె మాట్లాడారు. ప్రస్తుతం పరిగి మండలంలో పూర్తి బాధ్యతలు చేపడుతున్నానని ఆమె అన్నారు. అక్కడ ఎప్పటికప్పుడు తన పరిధిలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల నుండి, ఉన్నతాధికారుల నుండి మన్ననలు పొందుతున్నారు. ఈమె సేవలను గుర్తించిన అధికారులు హిందూపురం మండలానికి ఈ నెల 11 నుండి తహసిల్దార్ గా (యఫ్ఎసి) అదనపు భాధ్యతలు అప్పగించారు. ఇక్కడ కూడా అపరిష్కృతంలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కార దిశగా విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక మం డల ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కారం చేస్తున్నారు. కార్యాలయం సిబ్బందితో ఆమె సమన్వయం చేసు కొని ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కవితా రెడ్డి విస్తృతంగా పర్యటన...





**● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి గెలుపుకు కృషి చేయాలి...ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి...**

**గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల పర్యటంలో భాగంగా చిలమత్తూరు లేపాక్షి,గోరంట్ల, సోమందేపల్లి మండలాలలో ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గోరంట్ల మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి పలు ఉన్నత పాఠశాల సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుకలను మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన వి. రామచంద్ర రెడ్డి కి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్టియు రాష్ట్ర ప్రధాన శ్రీధర్ రెడ్డి,సత్య జిల్లా పిఆర్టియు మరియు వైఎస్ఆర్ టిఫ్ సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నాగరాజు,ఇంద్ర, రజనీకాంత్ రెడ్డి, రఘు ప్రతాప్, ప్రభాకర్రెడ్డి, రంగదామ్ రెడ్డి మధు,వెంకట రాముడు ,అంజి నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇంఛార్జి ఎంపిడివో నరేంద్ర కుమార్ స్వాగతం పలికిన మండల వైఎస్ఆర్సిపి నాయకులు.

**అగలి మనం న్యూస్ ఫిబ్రవరి 25**



మండలనికి ఇన్చార్జ్ ఎంపీడీవో గా నూతనంగా నరేంద్ర కుమార్ గా బాధ్యతలు చేపట్టినందుకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేంద్రప్ప మండల పరిషత్ అధ్యక్షులు రేణుక కామరాజు ఎంపీడీవో కి స్వాగతం పలుకుతూ సన్మానించారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత రాజు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రప్ప మండల కో ఆప్షన్ నాసిర్ మరియు మండలంలో గల సర్పంచులు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఇనగలూరు నటరాజ్ రామనపల్లి కృష్ణప్ప హెచ్ డి హళ్లి రామకృష్ణప్ప నరసంభూదీ వెంకటస్వామి ఆర్ జి పల్లి రంగప్ప మధుడి శివకుమార్ ఎంపీటీసీలు సతీష్ మరియు పి బ్యాడిగేర సురేష్ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లింగరాజు సీనియర్ నాయకులు గోవిందప్ప గంట నాగరాజు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఎంఎం పాళ్యం శివన్న మరియు రంగనాథ్ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ రమేష్ అగళి మంజునాథ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కట్టకింద పల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పామిడి, ఫిబ్రవరి 25 మనం న్యూస్**

మండల పరిధిలోని కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గుంతకల్ వారి సాయి కృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ హిమబిందు ఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది ఇందుకు గ్రామ సర్పంచ్ కదిరమ్మ కుమారుడు ఆంజనేయులు మాట్లాడుతూ నా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అనారోగ్యలు ఎవరు ఉన్నా వైద్య నిమిత్తం అందరికీ మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మా గ్రామ ప్రజల తరఫున నేను అందరికీ ఆరోగ్యంగా ఉండాలని చెప్పేసి మంచిగా కోరుకుంటూ ఈ వైద్య శిబిరాన్ని పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ వైఎస్ఆర్సిపి నాయకులు మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్సై శ్రీనివాసులు





**చిలమత్తూరు మనం న్యూస్ ఫిబ్రవరి 25:**

మండల పరిధిలో కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం థామస్ మన్రో విగ్రహం వద్ద మొక్కలు నాటి అనంతరం విధ్యార్థులకు క్రమశిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ విధ్యార్థులు ఫోన్లలో గేములు ఆడటం, ఫోన్లు ఎక్కువగ వాడటం తగ్గించి చదువు మీద దృష్టి పెట్టాలని అదేవిధంగా ప్రతి విధ్యార్థి క్రమశిక్షణగా చదువుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు సుజాత, శశిరేఖ విధ్యార్థులు పాల్గోన్నారు.

# సిల్వర్ మెడల్ సాధించిన సీఐ మన్సురుద్దీన్.

## అభినందించిన జిల్లా ఎస్.పి.

**అనంతపురం. ఫిబ్రవరి 25 మనం న్యూస్**

ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో సిల్వర్ మెడల్ సాధించిన సి.ఐ మన్సురుద్దీన్ ను శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.



ఈనెల 13 నుండీ 18 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ జరిగింది. ఫోరెన్సిక్ సైన్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ అంశంపై నిర్వహించిన వ్రాత పరీక్షల్లో సి.ఐ మన్సురుద్దీన్ సిల్వర్ మెడల్ సాధించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు పాల్గొన్నారు.



# స్మశాన స్థలం కబ్జాపై చర్యలు తీసుకోవాలి.

### కార్పొరేటర్ రామాంజనేయులు వినతి.

**బళ్లారి, ఫిబ్రవరి 25, మనం ప్రతినిధి.**

భూ కబ్జాకు గురి అవుతున్న స్మశాన వాటికను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, 8వ వార్డ్ కార్పొరేటర్, రామాంజినిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని పత్రిక భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తన డివిజన్ పరిధిలోనిడి సి నగర్ సమీపంలో, ప్రభుత్వం 1999లో రెండు ఎకరాల స్థలాన్ని సర్వే నెంబర్ 101 లో కేటాయించిందని 2018లో సబ్ డివిజన్ కూడా ఈ భూమి అయిందని, ప్రజా వినియోగానికి అడుగడుగునా అక్కడ ఓ నాయకుడు, కొంతమంది స్థానికులు అడ్డుపడుతున్నట్లు ఆరోపించారు. ఇటీవలే సిటీ కార్పొరేషన్, స్థల మాత్రమునకు గురికాకుండా ఉండేది కోసం 15 లక్షల రూపాయల నిధులనును కాంపౌండ్ నిర్మాణం కోసం కేటాయించగా, పనులను ప్రారంభించేందుకు కోసం గుత్తేదారు అక్కడికి వెళ్ళగా, బిజెపి నాయకుడు మాజీ కార్పొరేటర్, సీతారాం మరియు అతని అనుచరులు అడ్డుపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నించేందుకు వెళ్లిన తమపై అక్రమ అట్రాసిటీ కేసు పెట్టినట్లు, బిజెపి వారు ఇచ్చే కేసు పోలీసులు నమోదు చేసుకొని,తాము ఇచ్చే ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని తెలిపారు.ఎమ్మెల్యే సహకారంతో ఇవన్నీ జరుగుతున్నట్టు, జిల్లా పాలన విభాగం, సిటీ కార్పొరేషన్ పై స్థాయి అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ,కాంగ్రెస్ కార్పొరేటర్లు పి గాదెప్ప, ప్రభంజన కుమార్, ముల్లంగి నందీష్, స్థానికులు మేస్త్రి వెంకటేశప్ప, మారెన్న, తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు రవూఫ్ కు సన్మానం

**పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 25**



సీనియర్ పాత్రికేయుడు రవూఫ్ కు శనివారం నాడు అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్ నందు పెనుకొండ కు చెందిన సీనియర్ పాత్రికేయులు ఎస్ రవుఫ్ కు ఘనంగా సన్మానం జరిగింది. సీనియర్ పాత్రికేయులు తిమ్మారెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది. రాయలసీమ కోసం ఉద్యమంలో పాల్గొని రాయలసీమ సమస్యల పట్ల అవగాహన చేసుకుని రాయలసీమ ప్రజల కోసం పోరాడిన పాత్రికేయుల కు సన్మానం చేశారు. రాయలసీమలో రైతాంగానికి సాగునీరు, తాగునీరు ప్రజలకు అందించి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని , దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం చేసిన వివిధ రాజకీయ పార్టీలతో కలిసి పాత్రికేయులు కూడా ఒకవైపు ఉద్యమంలో పాల్గొని రాయలసీమకు న్యాయం చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేయడం జరిగినది. అందులో భాగంగా కొంతవరకు ప్రభుత్వం కదిలి రాయలసీమ ప్రజలకు సాగునీరు ,తాగునీరు ప్రాజెక్టు అందించడం పట్ల మరికొంత ఉద్యమం చేపట్టాలని పాత్రికేయులు తీర్మానించారు. గతంలో ఆ తీర్మానం మేరకే నేటి వరకు ఉద్యమాలు సాగిస్తూనే పత్రిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమం చేపట్టడం జరిగింది. అందుకే ఈ కార్యక్రమంలో పాత్రికేయుల కు అందరికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. లలిత కళాపరిషత్ నందు జాతీయ మీడియా సలహాదారుడు దేవరపల్లి అమర్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండ మాజీ ఎం.ఎల్.ఎ విశ్వేశ్వర్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ , మున్సిపల్ నగర డిప్యూటీ మేయర్ సీనియర్ పాత్రికేయులు విశ్వనాథ్, రామాంజనేయులు, ఆజాద్ , సాయినాథ్, భోగేష్ రెడ్డి ,ఉమ్మడి జిల్లాల సీనియర్ పాత్రికేయులు దాదాపు నలుమూల నుండి ఈ కార్యక్రమానికి హాజరు అయినారు. ఉద్యమ స్ఫూర్తితో పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం పాల్గొని ఘనంగా పాత్రికేయులకు సన్మానం జరిపారు.

# ఆకతాయిలు చేసిన పనికి వంద గొర్రెలు సజీవ దహనం.

### పరిశీలించిన కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు.

**అనంతపురం. ఫిబ్రవరి 25 మనం న్యూస్ ప్రతినిది**



ఆకతాయిలు చేసిన పనికి 100గొర్రెలు సజీవ దహనమాయ్యాయి. కంబదూరు మండలం ఎగువపల్లిలో ముళ్ళకంప, ఎండు గడ్డికి అకతాయిలు నిప్పు పెట్టడంతో ఆ మంటలు వ్యాపించి 100 గొర్రె పిల్లలు మంటల్లో చిక్కుకొని అహుతి అయ్యాయి. శనివారం జిల్లా కురుబ సంఘం నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కాపర్లు జరిగిన ఘటన పై నాయకులకు వివరించారు,ఈ సందర్భంగా కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జరిగిన నష్టాన్ని నివేదించి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.గొర్రెలను కోల్పోయిన వారిని పరామర్శించి కురుబ సంఘం తరుపున ధైర్యం చెప్పారు.బాధిత కాపర్లకు అందరూ బాసటగా నిలవాలన్నారు.కాగా బాధితులను పరామర్శించిన వారిలో కళ్యాణదుర్గం కురువ సంఘం అధ్యక్షులు, దొనస్వామి, కురువ సంఘం మహిళా అధ్యక్షురాలు శివ బాల, గిడుగు కృష్ణమూర్తి, రామకృష్ణ, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం.

# చేనేత రంగంలో అవినీతిని అరికట్టండి.

### చేనేత ఏ.డి. కి వినతిపత్రం సమర్పించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి.



**అనంతపురం.ఫిబ్రవరి 25. మనం న్యూస్**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో చేనేత రంగంలో అవినీతి తారాస్థాయికి చేరిందని వెంటనే దానిని అరికట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందులు డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని చేనేత జౌళి శాఖ ఎడి కి వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత రంగంలో అవినీతికి పాల్పడిన అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ డి సి ఆధ్వర్యంలో చేనేత పాసు పుస్తకాలను వెంటనే ఇవ్వాలన్నారు.ఎస్సీ ఎస్టీ చేనేత కార్మికులకు ఆదరణ పనిముట్లు వీవర్స్ సెంటర్ల నుండి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర పథకం ద్వారా ఇచ్చిన రుణాలకు సబ్సిడి ఇవ్వాలన్నారు. జిల్లాలో పాతుకు పోయిన ఏడిఓ అధికారులకు స్థానచలనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యదర్శి రాజులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగాబావి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 25 మనం న్యూస్:** మండల కేంద్రము చిన్నపల్లి రోడ్డు నందు వెలసిన గ్రామదేవత నాగాబావి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి నూతన వెలుగులు దిద్ది ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం గణపతి హెూమం, దిష్టిబొట్టు పెట్టడం, విగ్రహ ప్రతిష్ట లాంటి పలు కార్యక్రమాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాగాబావి యజమానుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కసాపురం దేవస్థానాన్ని దర్శించుకున్న డోరా రామారావు



**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 25:** శనివారం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని సికింద్రాబాద్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డోరా రామారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు డోరా రామారావు అన్నదానానికి 5116 రూపాయలు విరాళం అందించారు ఆలయ అర్చకులు ఆయనకు శాలువాతో సత్కరించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆయన వెంట ఆలయ సూపరింటెంట్ రామ్మోహన్ బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ వనగుంది విజయలక్ష్మి ఆలయ పూర్వ ధర్మకర్త నారాయణస్వామి రైల్వే హెల్త్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ తదితరులు ఉన్నారు.

# పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల అభ్యర్థిని గెలుపించండి.

### ఉరవకొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంది రెడ్డి శ్రీనివాసులు, బీజేపీ ఇంచార్జీ కొనకొండ్ల రాజేష్.

**ఉరవకొండ ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, కొనకొండ్ల రాజేష్, మండల అధ్యక్షుడు హరి ప్రసాద్ చౌదరి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద, మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రని మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. జనతాపార్టీ గెలుపుకోసం ఉరవకొండ మండలంలో గెలుపించడానికి అపర్నిశలు కృషి చేస్తున్నామన్నారు నియోజకవర్గ ము మండల కార్యాలయం, రిజిస్టేషన్ కార్యాలయం లో ఉద్యోగులు, పట్ట భద్రుల ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమములో కార్యవర్గ సభ్యుడు రమేష్, మండల అధ్యక్షుడు మాలపాటి హరి, సోసియేల్ మీడియా కన్వీనర్ బాలకృష్ణ, నాయకులు దేవేంద్రప్ప, కృష్టప్ప, నాగ నాగేంద్రప్ప, బీ జే వై ఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమేష్, ఆచారి, సిద్ధప్ప, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**అగళి మనం న్యూస్ ఫిబ్రవరి 25**

స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపం లో సరస్వతీ దేవిని కూర్చోబెట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు.వేద పండితులు విద్యార్థులను ఆశీర్వదించిన అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ, విద్యార్థులకు పదో తరగతి ఉత్తీర్ణత జీవితంలో వినూత్న మార్పును తీసుకువస్తుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక స్థాయికి పదో తరగతి ఉత్తీర్ణతతోనే సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చక్రదారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరపల్లి మంజునాధకు డాక్టరేట్



**అనంతపురం ఫిబ్రవరి 25 మనం న్యూస్ :** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాల యంలోని "పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బి. ఆనందనాయుడు పర్యవేక్షణ లో ఏ స్టడీ ఆన్ ' పబ్లిక్- ప్రైవేట్ పార్టర్న్ షిప్ పాలసీ ఇంప్లిమెంటేషన్ ఇన్ హెల్త్ కేర్ సర్వీసెస్ విత్ స్పెషల్ రెపరెన్స్ టు అనంతపురం జిల్లా (ఏ పి)' అనే అంశం పై పరిశోధన చేసిన దేవరపల్లి మంజునాధకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ అంశం పై జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించడం జరిగిందన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని గుంతకల్ వాసి మృతి

**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 25:** గుంతకల్లు పట్టణం 14వ వార్డు రాజేంద్రనగర్ కు చెందిన ఎం సురేష్ బాబు శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో ఆదోనికి బయలుదేరు తుండగా ఆదోని పట్టణానికి సమీపంలోని ఆర్టీసీ బస్సుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు కేబుల్ పని చేసేవాడని భార్య మూడు ఐదు సంవత్సరాల ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు ఈయన మరణించడంతో కుటుంబం దిక్కులేనిది అయిందని బంధువులు చుట్టుపక్కల వారు ఆవేదన వ్యక్తం చేశారు.




## విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

**పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 25 మనం న్యూస్** మండల పరిధిలోని రాంపురం పంచాయతీ మరో పల్లి గ్రామంలో శ్రీ మహిళా లింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట లో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ పాల్గొన్నారు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ ప్రత్యేక పూజలు పాల్గొని దేవాల యాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో పంచా యతీ వైసీపీ నాయకుడు మరో పల్లి నారాయణ గోపాల్ రెడ్డి మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# లైంగిక దోపిడీ, పిల్లల అస్లీలతలపై సదస్సు.

**అనంతపురం. ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు... జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు "లైంగిక దోపిడీ, పిల్లల అశ్లీలత"పై స్థానిక ఆర్ట్స్ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపుర దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారుల అశ్లీలతలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, కంప్యూటర్, మొబైల్ ఫోన్ల ద్వారా సృష్టించిన చిత్రాలు, తదితరములను అప్లోడ్ చేయడం, మరొకరికి ఫార్వర్డ్ చేయడం వంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక త్రీటౌన్ సి.ఐ కత్తి శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ మౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.





# కార్ ద్విచక్ర వాహనం డీ ఒకరు మృతి

### మరొకరికి గాయాలు.

**అగలి మనం న్యూస్ ఫిబ్రవరి 25**

మండల పరిధిలోని హుల్లెకె ర గ్రామం సమీపాన జాతీయ రహదారిలో శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో కారు ముందు టైరు పంచర్ కావడంతో పల్టీలు కొడుతూ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో కర్ణాటక వాసి రంటవాలకు చెందిన కె.రాజు (36) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం మేరకు వివరాలీలాన్నాయి. మృతుడు మధుగిరి తాలూకా రంటవాళలు సమీపా న, కెంపు సేన హళ్లి గ్రామానికి చెందిన గొల్ల కే.రాజు అను నతుడు ద్విచక్ర వాహనంలో తన బంధువులు ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడు. మధు డి గ్రామానికి చెందిన పూల వ్యాపారి రామన్న తన కారులో సిరా నుంచి గ్రామానికి వస్తుండగా ఉల్లేకె ర సమీపాన కారుకు ముందున్న టైరు పంచర్ కావడంతో,కారు మూడు నాలుగు పల్టీలు కొడుతు, అగలి నుంచి ఎదురుగా వస్తున్న రాజుకు చెందిన బైకును ఢీ కొట్టింది. దీంతో బైకు నడుపుతున్న కే. రాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కారులో ఉన్న పూల వ్యాపారి రామన్న కు చేయికి బలమైన గాయాలు తగిలి కర్ణాటకలోని శి ర ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నాడు. మృతునికి భార్యతో పాటు రెండేళ్ల కుమార్తె ఉన్నట్లు తెలిపారు.సంఘటన స్థలానికి ఎస్సై లావణ్య చేరుకొని దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని మడకశిర ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్ఐ. లావణ్య దర్యాప్తు చేస్తున్నారు.





# పెద్ద చెట్టుకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

**- కాలిపోతున్న చెట్టును కాపాడిన పోస్టల్ అసిస్టెంట్ నింగేశ్వర**

**మడకశిర,ఫిబ్రవరి 25,మనంన్యూస్:**

మడకశిర మండలపరిధిలోని పంచాయతీ కేంద్రమైన కదిరేపల్లి ప్రధాన రోడ్డులో ఓ పెద్దచెట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టగా అకాస్మాత్తుగా గమనించిన పోస్టల్ అసిస్టెంట్ సి.లింగేశ్వర తన వాహనం అపి స్థానిక సర్పంచు నరసేగౌడ తనయుడు,మాజీ భారత సైనికుడు నరసింహమూర్తికి సమాచారం అందించి మంటలు అర్పిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా లింగేశ్వర మాట్లాడుతూ అమరాపురం మండలం మద్దనకుంట గ్రామానికిచెందిన తాను పోస్టల్ డిపార్ట్ మెంట్ లో హిందూపురం పోస్టల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ నేడు ఆదివారం సెలవు సందర్భంగా స్వగ్రామమైన మద్దనకుంటకు వెళుతుండగా కదిరేపల్లి దగ్గర మడకశిర నుంచి అమరాపురంకు వెళ్లే ప్రధాన రోడ్డులో గల ఓ పెద్దచెట్టు నిప్పంటుకుని కాలిపోతున్నది తనకంట పడడంతో స్థానిక సర్పంచు కు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన సర్పంచ్ గ్రామస్తులను వెంటబెట్టుకుని నీళ్లు పోసి మంటలు ఆర్పడంతో అగ్నికి అహుతి అవుతున్న పెద్ద చెట్టును రక్షించడం జరిగిందన్నారు.సర్పంచ్ అంటే ప్రజల బాధ్యతేకాదు,ప్రజలతో పాటు పర్యావరణ పరిసరాలను కాపాడటంకూడ సర్పంచ్ బాధ్యతనని నిరూపించడం అభినందించ దగ్గవిషయమన్నారు.అంతే కాకుండా నిప్పుఅంటుకున్న చెట్టు పక్కలో మరొక పచ్చని చెట్టు పెంచుతానని భరోసా నివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.వంద ఇళ్ళు తగలబడి పోతున్నప్పుడు రక్షిస్తే ఎంత పుణ్యం వస్తుందో ఒక చెట్టు అగ్నికి అహుతి అవుతున్నప్పుడు కాపాడితే అంతేపుణ్యం వస్తుందన్నాడు.దయచేసి పచ్చని చెట్లకు నిప్పు పెట్టకండి,బావి తరాలకు భవిష్యత్ నిచ్చే భాద్యత మనందరిపై ఎంతైనా వుందని పోస్టల్ అసిస్టెంట్ లింగేశ్వర గుర్తు చేసాడు. వీలైతే ప్రతి ఒక్కరు రోజు ఒక మొక్కను పెట్టాల్సిందిగా ఆయన కోరాడు.



# గుమ్మనూరు త్రివేణికి ఎమ్మెల్సీ వైశివరామిరెడ్డి ఘన నివాళి.

**విడపనకల్లు ఫిబ్రవరి 25 మనం న్యూస్ :**

వైస్సార్సీపీ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జయరాం తమ్ముడు నారాయణస్వామి భార్య గుమ్మనూరు త్రివేణి కి ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ఘనంగా నివాలర్పించారు. గుమ్మనూరు త్రివేణి కుటుంబాన్ని పరామర్శించడానికి అనంతపూర్ వైస్సార్సీపీ ఎమ్మెల్సీ శివరామరెడ్డి పార్థివాదేహానికి పూలమాల వేసి నివారులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్సీ వెంట గడేకల్ మాజి సర్పంచ్ మేకల పంపాపతి, యన్. తిమ్మాపురం ఉప సర్పంచ్ రాముడు, మాలాపురం కేశన్న, గురుస్వామి, వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గుమ్మనూరు త్రివేణికి నివాలర్పిస్తున్న ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ రెడ్డిని గెలిపించండి

రాప్తాడు మనం న్యూస్ :(ఫిబ్రవరి 25)

ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఊరూరా వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు రాప్తాడు మండలం యూత్ కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్నాడు .గ్రామాల్లోని ప్రజలందరూ అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలు చేసిన పార్టీ అభ్యర్థులకు మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని ఊరూరా ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలో, గ్రామసచివాలయాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృత్రిమ పరికరాలు పంపిణీ



పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 25

పెనుకొండ పట్టణం నందు కొత్తపేట ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గల భవిత కేంద్రం నందు కృత్రిమ సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమము మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఏ హెచ్ గంగప్ప ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఒక వీల్ చైర్, ఒక రోలేటరు, రెండు వినికిడి యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది. వీల్ చైర్ నాగలూరు కు చెందిన గురు ప్రసాద్ అనే ఆరో తరగతి చదువుతున్న అబ్బాయికి, రోలేటరు ఒకటో తరగతి చదువుతున్నటువంటి బసవతారక కాలనీకి చెందిన బాలుకి, వినికిడి యంత్రం చిన్నపరెడ్డిపల్లికి చెందిన కౌశిక్ అనే ఒకటవ తరగతి చదువుతున్న అబ్బాయికి మరియు మహమ్మద్ ఉమర్ కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నటువంటి అబ్బాయికి ఒక వినికిడి యంత్రాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధామణి,భవిత కేంద్రం ఐఆర్పిపి వలీబా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు భవిత కేంద్రం ఆయా తదితరులు పాల్గొన్నారు .

## విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి

పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 25 మనం న్యూస్



మండల పరిధిలోని రాంపురం పంచాయతీ మరో పల్లి గ్రామంలో శ్రీ మహిళా లింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట లో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట్రాముడు జిల్లా అధికార ప్రతినిధి రఘువీర చౌదరి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామలింగ పట్టణ అధ్యక్షులు రవిశంకర్ తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిజంలో కూడా నాడు.. నేడు విశ్లేషణ!

## సీనియర్ జర్నలిస్ట్ తిమ్మారెడ్డి వర్ధంతి సభలో దేవులపల్లి అమర్.

అనంతపురం.ఫిబ్రవరి 25 మనం న్యూస్ ప్రతినిధి.




రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజా సంక్షేమ పథకాలు "నాడు- నేడు" ఏవిధంగా అమలు జరుగుతున్నయో, అదే విధంగా జర్నలిజంలో కూడా నాడు నేడు అని విడదీసి చర్చించు కోవలసిన తరుణం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు వై.తిమ్మారెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక లలిత కళా పరిషత్ లో నిర్వహించిన సభలో "జర్నలిజం నాడు - నేడు" అంశం పై దేవులపల్లి అమర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రభ దినపత్రిక లో సబ్ ఎడిటర్ గా పనిచేసిన తిమ్మారెడ్డి తనకు మంచి మిత్రుడన్నారు.పత్రికా రంగానికి చెందిన ఎంతో మంది ప్రముఖ పాత్రికేయ్యులతో తిమ్మారెడ్డి కలిసి పనిచేశారన్నారు. ఆయనతో తనకు గల అనుబంధాన్ని అయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తిమ్మారెడ్డి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. అయన జీవిత చరిత్ర ను ఓ పుస్తక రూపంలో తీసుకువస్తే, జర్నలిజంలో ఆణిముత్యాలు వెలుగులోకి తీసుకు వచ్చినట్లు అవుతుందన్నారు. పత్రికా స్వేచ్ఛఎక్కడా ఆగుపించడం లేదన్నారు. సంపాదకులు,పాత్రికేయులు స్వేచ్ఛగా వార్తలు రాసే అవకాశం లేదన్నారు.పత్రిక యాజమాన్యాలు చెప్పినట్లు వినాల్సిందేనన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు అందరూ ఒకప్పుడు పత్రికలు నడిపిన వారేనని, స్వాతంత్ర్యం తరువాత పాత్రికేయం ఒక వృత్తి గా మారిందన్నారు. వ్యాపార ధోరణితో పాత్రికేయరంగంలో ప్రవేశించిన వ్యాపారవేత్తలు నేడు ప్రజా శ్రేయస్సు కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను ఉపయోగించు కుంటున్నారన్నారు.వారి ఆదేశాల మేరకు ప్రభుత్వాలు నడవాలని శాసించే స్థాయికి చేరుకున్నారన్నారు. నాడు సత్యాన్వేషణయే లక్ష్యంగా ప్రారంభమ యిన పత్రికా రంగం నేడు తన ఉనికిని కోల్పోతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు పనిచేస్తున్న విలేకరులు మాత్రం కనీస వేతనం అమలుకు నోచుకోక పోయినా తమ విధులను నిర్వర్తించడం అభినందనీయమన్నారు. కనీసం సంఘంలో వారికి గౌరవ ప్రదమైన జీవన ప్రమాణాలు కల్పించాలని అయన సూచించారు. ప్రభుత్వం వేసిన ఒక కమిటీలో జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ముఖ్యమంత్రి ఆమోదం తరువాత ప్రతిపాదనలు అమలవుతాయని అమర్ తెలిపారు.సభలో అనంతపురము, సత్యసాయి జిల్లాలకు చెందిన పలువురు సీనియర్ పాత్రికేయులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి, బి సి. కమిషన్ సభ్యులు ఎం. కిష్టప్ప, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు వి.కె. రంగారెడ్డి, అజాద్, విశ్వనాథ్, పథకమూరి నాగరాజు, తలారి రామాంజనేయులు, రేపటి రామాంజనేయులు, తిమ్మారెడ్డి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి

పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 25 మనం న్యూస్ : పశ్చిమ రాయలసీమ అనంతపురం, కడప కర్నూల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బీకార్ పార్థసారథి ప్రచారం నిర్వహించారు మండల పరిధిలోని రాంపురం మరవ పల్లి కొండంపల్లి హనుమ పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కి మొదటి ప్రాధాన్యతతో ఓటు వేయాలని పీకే పార్థసారథి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట్రాముడు జిల్లా అధికార ప్రతినిధి రఘువీర చౌదరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామలింగ పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు రియాజు రామకృష్ణారెడ్డి హనుమంత నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కబ్జా ఆయన ప్రభుత్వ అసైన్మెంట్ భూమి కాపాడండి : సిపిఐ డిమాండ్

చిలమత్తూరు మనం న్యూస్ ఫిబ్రవరి 25 :

చిలమత్తూరు మండలం కోడికొండ చెక్ పోస్ట్ నందు కోడూరు గ్రామ పొలంలో 749 సర్వే నంబర్ నందు 1995 సంవత్సరంలో పేదలకు ఉచిత ఇండ్లు ఇచ్చిన ప్రభుత్వ స్థలాలలో కొందరు అక్రమ కట్టడాలు కట్టి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వెంటనే ఇది ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు భూములు కబ్జా విపరీతంగా పెరిగిపోయిందని ఉన్నతాధికారులు దీనిపైన స్పందించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవిందరెడ్డి ,మండల సహాయ కార్యదర్శి బాలచంద్ర, తాలూకా నాయకుడు కృష్ణ , శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు ఆర్థిక సాయం. చెక్కును అందజేసిన మధు సూదనరెడ్డి.

ధర్మవరం. ఫిబ్రవరి 25 మనం న్యూస్

ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని తాడిమర్రి మండలం మరవపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు ముక్కర రంగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. శనివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెల్లి అతడిని పరామర్శించారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపిన రు.35,367 మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కును చిలకం మధుసూదన్ రెడ్డి బాధితుడికి అందజేసారు.భవిష్యత్తులో కూడా జనసేన పార్టీ అన్ని విధాలుగా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ కార్యకర్తలందరూ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం తాడిమర్రి మండలానికి చెందిన పార్టీ నాయకులతో కలసి గ్రామ సమస్యలపై అయన చర్చించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజు.

**విడపనకల్లు ఫిబ్రవరి 25 మనం న్యూస్ :** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాల్తూరు గ్రామంలో కేక్ కట్ చేసి పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేశారు. పాల్తూరు గ్రామ ఎంపీటీసీలు శివకుమార్ గౌడ్, వెంకటేష్, వార్డు మెంబర్లు పాల్తూరు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు షణ్ముఖ గౌడ్, డిష్ వెంకటేష్, హుసేని, శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్ గౌడ్, వెంకటేశులు, సామాజిక కార్యకర్త ఆర్టీసీ డ్రైవర్ ఆనంద్ రాజ్, వైసీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉన్నత విద్యావంతుడు, సేవాభిలాషి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి.



బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 25 మనం న్యూస్

బ్రహ్మసముద్రం మండలం, పరదిలో ఎస్ కోనాపురం గ్రామం ,టిడిపి పార్టీ అదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజవర్గ టిడిపి ఇంఛార్జి మాదినేనీ ఉమామహేశ్వర నాయుడు సూచనల మేరకు టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు అధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపి యూపీ,జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ హైస్కూల్లో ఉఫాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున, టిడిపి మండల క్లస్టర్ -1 ఇంఛార్జి అంకెఓబులేసు, నల్లమల్ల, హనుమంత రాయుడు, శేఖర్,తిప్పేస్వామి,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలకు దరఖాస్తు చేసుకోండి

**- ఎంఇఓ భాస్కర్**



**మడకశిర,ఫిబ్రవరి 25,మనంన్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విద్యాలయాలలో 2023-24 విద్యాసంవత్సరమునకు గాను 5వతరగతి,ఇంటర్ మొదటి తరగతులలో విద్యాబ్యాసం కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంఇఓ భాస్కర్ తెలిపారు.శనివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 5వ తరగతి ఇంగ్లీష్ మాధ్యమం, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశంనకు బాలికలు,బాలురు నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు.ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.అర్హులైన అభ్యర్థులు పిబ్రవరి 25నుంచి మార్చి 24వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలన్నారు.24-4-2023న 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు,ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్షలు జరుగుతాయని ఎంఇఓ వివరించారు.కావున అర్హులైన విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# ఇసుక మాఫియా దందాతో రైతు ఆత్మహత్యాయత్నం.

### పరామర్శించి భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల.

### ఇసుక దందాపై హైకోర్టును ఆశ్రయిస్తాం... మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



అనంతపురం. ఫిబ్రవరి 25 మనం న్యూస్ ప్రతినిధి.

ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం పి.సి. రేవు ఇసుక రీచ్ లో అడ్డగోలు ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి.మండలం లోని ఉప్పలపాడుకు చెందిన రైతు లక్ష్మీనారాయణ రెడ్డి పట్టా భూమిలో హిటాచీలతో తవ్వకాలు ప్రారంభించారు. గత పది రోజులుగా తన భూమిలో తవ్వకాలు ఆపాలని రైతు లక్ష్మీనారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ ఇసుక మాఫియా తవ్వకాలు కొనసాగిస్తుండడంతో ఆ భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు లక్ష్మీనారాయణ రెడ్డి దిక్కుతోచని స్థితిలో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అనంతపురం నగరంలోని ఓ ప్రైవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం ఆస్పత్రికి వెళ్లి బాధిత రైతు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ భూమిలో ఇసుక మాఫియా తవ్వకాలు ప్రారంభించారని ఆ బాధను తాళలేక లక్ష్మీనారాయణ రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు విన్నవించారు. బాధిత రైతు లక్ష్మీనారాయణ రెడ్డికి మెరుగైన చికిత్స అందించేందుకు అయన 20వేల రూపాయలు కుటుంబీకులకు అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విలేకర్లతో మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఆయన అనుచర వర్గం బరితెగించి అక్రమాలకు తెగబడుతున్నారని అయన ఆరోపించారు. ముదిగుబ్బ మండలంలోని లక్ష్మీనారాయణ రెడ్డి అనే రైతు భూమిలో ఇసుక కోసం ఆయన భూమిని ధ్వంసం చేయడానికి ఇసుక మాఫియా తెగ బడిందని విమర్శించారు. చివరకు ఆ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు మాఫియా కారణమైందని దుయ్యబట్టారు. ముదిగుబ్బ మండలం నుండి ఇసుకను కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారన్నారు. ఈ ఇసుక దందాపై ఎన్జీటీకి ఫిర్యాదు చేస్తామన్నారు. అంతేకాక హైకోర్టును ఆశ్రయించి రైతుకు న్యాయం జరిగే వరకూ న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యే అక్రమ కార్యకలాపాలపై పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు.



## ఫోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు.

బ్రహ్మసముద్రం. ఫిబ్రవరి 25.(మనం న్యూస్)

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని బాలయోగి గురుకుల బాలికల పాఠశాల యందు బ్రహ్మసముద్రం ఎస్సై పరశురాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థినులకు తెలియజేస్తూ ఎవరైనా స్త్రీల పట్ల అసభ్యకరంగా వీడియోలు తీయడం వాట్సాప్ లో పెట్టడం ఫోటోలు తీయడం లాంటి చట్ట వ్యతిరేక పనులు చేసిన ఎడల సెక్షన్ 67 బి, సెక్షన్ 14, ఫోక్సో యార్డ్ ప్రకారం ఐదు సంవత్సరాల పాటు శిక్ష ఆర్హు లని . తెలియజేశారు అదేవిధంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లికి అర్హులనే తెలియజేశాడు మీ గ్రామాల యందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే మీ సమీప పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవతి ఉపాధ్యాయయినుల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కంటైనర్ ఘటనలో సుధాకర్ రెడ్డి మృతి

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 25 మనం న్యూస్:** స్థానిక మండల కేంద్రము ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి బాబూలాల్ డాబా వై జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి వైద్యుల సలహా మేరకు అనంతపురం ఆసుపత్రి నుండి బెంగళూరు కు తరలిస్తున్న క్రమంలో బాగేపల్లి వద్ద సుధాకర్ రెడ్డి అంబులెన్స్ లోనే శనివారం మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం సుధాకర్ రెడ్డి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.



మృతుడు సుధాకర్ రెడ్డి పాత చిత్రం

## ద్విచక్ర వాహనంలో వెళుతూ డివైడర్ ఢీకొనడం వల్ల ఒకరు మృతి...

### ఒకరికి స్వల్ప గాయాలు...



గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్

మండల పరిధిలోని జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్ సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళుతూ డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే ఒకరు మృతి చెందినట్లు ఒకరు స్వల్ప గాయాలయినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... పెనుగొండ మండలం వెంకటగిరి పాలెం గ్రామానికి చెందిన కురవ ఎల్లయ్య కుమారుడు కురవ నాగేంద్ర( 45)తుపాకుల ఈశ్వరయ్య కుమారుడు తుపాకుల శివయ్య( 62) నాగేంద్ర యమహా వాహనం లో వెంకటగిరి పాలెం నుండి కర్ణాటక రాష్ట్రం నగిరి గేరికి పని నిమిత్తం వెళ్లి అక్కడ పని చూసుకుని దాదాపు నాలుగు గంటల సమయంలో మండల పరిధిలోని పాలసముద్రం సమీపంలో జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనం నడుపుతున్న నాగేంద్రకు కళ్ళు తిరిగి డివైడర్ను ఢీకొనడం వల్ల క్రింద పడిపోగా వాహనంలో వెనకవైపు కూర్చున్న శివయ్యకు తలకు దెబ్బలు ఎక్కువ కావడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. నాగేంద్ర కు స్వల్ప గాయాలతో బయటపడి నట్లు . శివయ్యను పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు,పోలీసులు తెలిపారు. మృతుడి శివయ్యకు భార్య పిల్లలు, నాగేంద్ర కు భార్య పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

## రథోత్సవం లో జొన్న సంచుల పోటీలు.

### గెలిచిన వారికి బహుమతులు అందజేత.

**విడపనకల్లు ఫిబ్రవరి 25 మనం న్యూస్ ) :**, విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో శ్రీ సుంకల పార్వతి దేవి రథోత్సవం సందర్భంగా శనివారం జొన్నసంచుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మంగమ్మగారి రాజు జోన్నసంచి ఒక క్వింటా 54 కేజీల బరువు ఎత్తి విజేతగా నిలిచారు. అలాగే రెండో బహుమతి ఉల్లిగన్న, మూడవ బహుమతి నవీన్ విజేతగా నిలిచారు. విజేతలకు బహుమతులను దండిన శివానంద, డిష్ వెంకటేష్ అందజేశారు. జొన్న సంచి ఎత్తే పోటీ ఆర్గనైజర్లు. అనీల్, నరసింహ, హరి తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ డీలర్ల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం

**గోరంట్ల ఫిబ్రవరి 25 మనం న్యూస్**

మండల పరిధిలోని రేషన్ డీలర్లు స్థానిక తాసిల్దార్ రంగనాయకులను కలిసి రేషన్ డీలర్ల సమస్యల్లో ఒక భాగమైన మండల స్టాక్ పాయింట్ (గౌడన్) నుండి రేషన్ డీలర్లు సరుకులు దిగుమతి చేసుకున్నప్పుడు దిగుమతి చార్జీల పై హైకోర్టు నుండి రేషన్ డీలర్లకు అనుకూలముగా వచ్చిన మద్యం తర ఉత్తర్వులు కాఫీని అందజేసి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని మండల రేషన్ డీలర్లు మండల తాసిల్దార్ రంగ నాయకులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, నరసింహారెడ్డి (సమర) జయచంద్రారెడ్డి, అంగడి నారాయణరెడ్డి, అశ్వర్థరెడ్డి, తదితర మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# పట్టం మారుతికి సన్మానం

**అనంతపురం టౌన్ ఫిబ్రవరి 25, మనం న్యూస్:**
ఫోటో జర్నలిస్ట్ పట్నం మారుతి రామ్మోహన్ రావును శనివారం లలిత కళ పరిషత్ లో జరిగిన ప్రముఖ పాత్రికే యుదు రాకెట్ల తిమ్మారెడ్డీ సంస్మ రణసభలో ఘనంగా సత్కరించారు. జర్నలిజం నాడు నేడు సదస్సుకు హాజరైన జాతీయ మీడియారాష్ట్ర సలహాదారుడు దే




వుర పల్లి అమ్మర్. అసందర్భంగా జిల్లాలోని సీనియలర్ పాత్రికేయు కు జరిగిన సన్మానలో కార్యక్రమంలో భాగంగా ఫోటోజర్నలిస్ట్ పట్నంమారుతీని సత్కరించారు.

# ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు అందించడమే దుద్దు కుంట ఫౌండేషన్ లక్ష్యం



**మెగా ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన**

**వెయ్యి మందికి పైగా వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ**

**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 25:**

మారుమూల గ్రామాల్లో ఇంటి వద్దకే వైద్య సేవలు అందించి అందరిని ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దడమే దుద్దుకుంట పౌండేషన్ లక్ష్యం అని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు దుద్దు కుంట పౌండెషన్ చైర్మన్ అపర్ణ రెడ్డి ఆధ్వర్యంలో అమడగూరు మండలం లో రెండు రోజులు పాటు స్థానిక చౌడేశ్వరి కల్యాణ మండపం లో మెగా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి నాన్న మాజీ రెస్కో చైర్మన్ వెంటరామిరెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేసి రిబ్బను కట్ చేసి అట్టహాసంగా మెగా ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించించారు. ఈ సందర్భంగా ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పుట్టపర్తి నియోజకవర్గం లో దుద్దు కుంట పౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 56 వేల మంది వివిధ రకాల వ్యాధులతో భాద పడుతున్న వారికి వైద్య పరీక్ష లు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. అలాగే కంటి చూపుతో భాద పడుతున్న దాదాపు 40 వేల ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అత్తాధునికమైన కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. దాదాపు ఏడు వేల మందికి బెంగుళూరు, పుట్టపర్తి, తదితర ప్రాంతాలలో ప్రముఖ కంటి వైద్యుల చేత ఆపరేషన్లు చేపట్టి కంటి వెలుగులు నింపామన్నారు. అంతే కాక నియోజకవర్గం లోని ఆరు మండలాలలోని అన్ని ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణీ చేశామన్నారు. వైద్య రంగంలోనే కాక దుద్దు కుంట పౌండేషన్ విద్యా రంగాన్ని కూడా ఎంతో కృషి చేసిందన్నారు. నిరు పేదల విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ తో పాటు మెరుగైన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తగిన సహాయం సహకారాలు అందించామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరు పేదల క్రీడా కారులను గుర్తించి నియోజకవర్గం లోని అన్ని మండలాల లోనూ క్రికెట్, వాలీబాల్, తదితర క్రీడలను ఏర్పాటు చేసి క్రీడా రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్లి అన్ని రంగాల్లోన్ను దుద్దు కుంట పౌండేషన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. మొదటి రోజు మెగా ఉచిత వైద్య శిభిరానికి దాదాపు వెయ్యి మంది పైగా కంటి పరీక్షలతో పాటు అన్ని రకాల వ్యాధులకు అవసరమైన పరీక్షలు చేసి కంటి అద్దాలతో పాటు ఉచితంగా ముందులు పంపిణీ చేశామన్నారు. మండలం లోని వివిధ రకాల వ్యాధులతో భాద పడుతున్న ప్రజలు మెగా ఉచిత వైద్య శిభిరానికి తరలి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వైద్య శిభిరానికి హాజరైన ప్రజలకు భోజనాలు సౌకర్యం ఏర్పాటు చేయడం పై మండల ప్రజలు దుద్దు కుంట పౌండేషన్ అపర్ణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ సూరి నారాయణ రెడ్డి, జడ్పీటీసీ శివ సెంకర్ రెడ్డి, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, టౌన్ కన్వీనర్ సుధాకర్ రాజు, సింగల్ విండో అధ్యక్షులు బొట్టు స్వామి, సర్పంచ్ లు షబ్బీర్, సురేంద్ర రెడ్డి, రంగారెడ్డి, మోహన్ రెడ్డి, ఆదినారాయణ, ప్రకాష్ రెడ్డి సెంకర, ఆదినారాయణ, నరసింహులు, ఎంపీటీసీలు నాగరాజు, సురేంద్ర రెడ్డి, పెద్దప్పయ్య, శ్రీరాములు, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, వైఎస్సార్ సినియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నక్కల చిన్నప్ప, జేసీబీ నరసింహ రెడ్డి, రమణ రెడ్డి, ఉత్తమ రెడ్డి, పకీర్ రెడ్డి, ఉత్తప్ప, రమణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా నది కేంద్రంగా... రెచ్చిపోతున్న "ఇసు'కాసు'రులు"!!

- యదేచ్చగా ఇసుక అక్రమ తరలింపు
- అక్రమ తరలింపుకు అన్ని శాఖల అధికారులు గ్రీన్ సిగ్నలేనా?
- అక్రమ కాసులకు అధికార పార్టీతో ప్రతిపక్షం మూలాఖత్
- రెండు పార్టీలపై స్థానిక ప్రజల ఛీదరింపులు...
- దృష్టి సారించనీ వామపక్షాలు...
- ఉన్నతంగా మద్దతుందంటూ తగ్గేదిలే అంటున్న ఇసుకాసురులు

**పామిడి, ఫిబ్రవరి 25, మనం న్యూస్:** అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండల కేంద్రంలోని పెన్నా నది కేంద్రంగా ఇసు'కాసు'రులు రెచ్చిపోతున్నారు. తమకు అన్ని శాఖల అధికారుల మద్దతు ఉందని, తమను ఎవరు అడ్డుకోలేరనే ధీమాతో ఆఖరికి ప్రశ్నించే ప్రతిపక్షాన్ని సైతం అక్రమ కాసులతో వంచించుకున్నమనే ధీమాలో ఉన్నారు. ప్రజా సమస్యలపై గళం విప్పే ప్రతి వామపక్షాల కళ్లెదుటే ఈ దందా జరుగుతున్న వారు సైతం నోరు మెదపకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు సరసమైన ధరలకు ఇసుక అందిస్తామని చెప్తుంటే, కొందరు ముఖ్య అధికార పాలకులు ఇక్కడి నాణ్యమైన ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ ఉండడం గమనార్హం, అప్పుడప్పుడు స్టేట్మెంట్ లు ఇచ్చే పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ ఇసుక దందా కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా గండి పడుతున్న, అనధికారిక ఇసుకరీచులను నిర్వహిస్తూ పెద్ద మొత్తాలను కూడ పెడుతున్నారు ఇక్కడి కొందరు అధికార పాలకులు. మరిన్ని వివరాలను పరిశీలిస్తే... మండల పరిధిలోని పెన్నా నదిలోని అనధికారికంగా జేపీ అనే సంస్థ ఎవరి ప్రభుత్వ అనుమతులు లేకుండా దాదాపు 200 ట్రాక్టర్లు,20 టిప్పర్లు నిత్యం వారం రోజుల నుండి దాదాపు గుత్తి, గుంతకల్,ఉరవకొండ గ్రామాలకు విచ్చలవిడిగా అనధికారికంగా ఎవరికి సంబంధం లేకుండా తరలించేస్తున్నారు. ఒకవైపు అన్నదాత కన్నీరు పెట్టుకుంటున్న వారి గోడును పట్టించుకునే నిజాయితీ ఉన్నతాధికారే కరువవుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందల ఎకరాల్లో భూగర్భ జలాలు ఎండిపోతున్న తరుణంలో రైతుల మధ్యలో ఈ ప్రభుత్వ అధికారులకు పట్టవా? ఇంతకు మునుపు తీసివేసిన రీచ్ లను ఇప్పుడు ఎలా ఇచ్చారు అన్న విషయాలను మనం పత్రికా బృందం ఎమ్మార్వో సునితా బాయ్ నీ వివరణ అడగగా మా దగ్గర స్టాప్ లేరు. ఈ అక్రమ తరలింపు మాకు సంబంధం లేదు. మాకు తెలియదు. అనుమతి కలెక్టర్ ఇచ్చి ఉండవచ్చుననే కొత్త సందేహాలను లేవనెత్తుతోంది. పామిడి సీఐ కిరణ్ కుమార్ రెడ్డి నీ వివరణ కోరగా అనుమతులు ఉన్నాయి.. రైతులే పొద్దుపోక ఆందోళన చేస్తున్నారని నిష్ఠూర్పుగా సమాధానం ఇచ్చారు. నిజంగా ఇక్కడ జరుగుతున్న ఇసుక దందాపై జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్రస్థాయిలో పాలకులు దృష్టి పెట్టకపోతే మాత్రం స్థానిక ప్రజలు వారిని సైతం తప్పు పట్టే అవకాశాలు ఉన్నాయని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పిల్లలతో బాధితురాలు అంజలి

# అధికార దౌర్జన్యం!

మొదటి పేజీ తరువాయి

ఇంత జరిగిన అసలైన తెదేపా ముఖ్యులు మాత్రం తమకు సంబంధమే లేదన్నట్లుగా స్థానికంగా ఉన్న కొందరు ముఖ్యులు అధికార పక్షంతో ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటన తెలుగుదేశం కార్యకర్త ఇంటిపై దాడి అది కూడా జెసిబి తో ఇల్లు కూల్చివేత చేసేంత దారుణానికి పాల్పడుతూ ఉండడం కడు విచారకరం. ఈ సంఘటన గుత్తి రూరల్ మండల పరిధిలోని ఊబిచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త చెట్నేపల్లి తలారి ఓబులేసు ఇంటిపై శుక్రవారం అర్ధరాత్రి అధికార పార్టీ పేరుతో కొందరు గుండాలు దాదాగిరికి పాల్పడ్డారు. దాడిచేసి మరి ఇంట్లో ఫర్నిచర్ ను పగలగొట్టి, బీరువా పగలగొట్టి అందులోని డాక్యుమెంట్లను, ఎత్తుకెళ్లి అంతటితో ఆగకుండా జెసిబి తో ఇల్లు కూల్చివేశారు.

ఈ ఘటన జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేరనీ,బంధువుల ఊరికి వెళ్లారనీ తెలిసింది. అయితే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకొని బోరున విలిపించారు. ఈ దుర్ఘటనకు పాల్పడింది వైసీపీ గుండాలేననీ, న్యాయబద్ధంగా తమను గెలవలేక వీరి వెనక ఉండి నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పై తమకు అనుమానం ఉందని, మొదటి నుండి తమ కుటుంబాన్ని ఆయన తెదేపా సానుభూతిపరులు అన్న కారణంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన చెందారు.

ఇదే విషయంపై బాధిత కుటుంబం గుత్తి పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేశారని తెలిసింది. అయితే అ బాధ్యత కుటుంబానికి జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు ఏం మేరకు న్యాయం చేస్తారో వేచి చూడాల్సి ఉంది.




ముదిగుబ్బ
ఎంపిడిఓ కార్యాలయం

'రాజీ' నామాపై సందిగ్ధత

రెన్నెల్లుగా నాన్చుడు

మైనారిటీల్లో గుబులు

# కౌన్ హై.. కోఆప్షన్

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 25, మనం న్యూస్ :**

ముదిగుబ్బ కోఆప్షన్ పదవి డోలాయానంలో పడిపోయింది. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ, మైనారిటీ వర్గానికి చెందిన చిన్న బాలమునిని కోఆప్షన్ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఏడాదిపాటు పదవిలో కొనసాగిన ఈయన ఉన్నట్టుండి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగానే జనవరి 4న తన రాజీనామా లేఖను స్థానిక ఎంపిడిఓ విజయలక్ష్మికి లిఖిత పూర్వకంగా సమర్పించారు. తన రాజీనామాకు కారణం కొన్ని అనివార్య కారణాలే నని అందులో పేర్కొనడం గమనార్హం. అయితే అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా వున్నారు. దీంతో పార్టీ వర్గాలకు ఆయనకు మధ్య కొద్దిగా గ్యాప్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆ రోజు ఇచ్చిన రాజీనామాపై తీవ్ర సంధిగ్ధత ఏర్పడింది. ఆ రాజీనామా ఆమోదించబడలేదని తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీనామాను అప్పుడే ఉన్నతాధికారులకు పంపించినట్లు స్థానిక ఎంపిడిఓ చెబుతున్నారు. కాని వాస్తవానికి ఆ రాజీనామాను జిల్లా పరిషద్ కార్యాలయములో నేరుగా ఇవ్వాల్సి ఉంటుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ విషయమై జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారికి వివరణ కోరగా ముదిగుబ్బ కోఆప్షన్ సభ్యుడు చిన్న బాలముని ఇచ్చిన రాజీనామా విషయం తమ దృష్టికి రాలేదన్నారు. నిబంధనల ప్రకారం ఆ రాజీనామాను నేరుగా తమ కార్యాలయానికి వచ్చి అందిస్తే అప్పుడు పరిశీలించి రాజీనామా ఆమోద్యయోగ్యంపై తగిన నిర్ణయం తీయనుకోవడం జరుగుతుందని వివరించారు. దీన్ని బట్టి చూస్తే అధికారికంగా ఆయనే కొనసాగుతున్నట్లు స్పష్టంవుతోంది. రెండు నెలలైనా ఈ వ్యవహారాన్ని కొలిక్కి తేలేకపోయారు.

**సమావేశానికి గైర్హాజరు:**

గత జనవరి 31 మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన గైర్హాజరు అయ్యారు. కారణం ఆయనకు అధికారుల నుండి సమాచారం అందిందా..? లేక తెలియదా..? అంది ఉంటే ఎందుకు గైర్హాజరు అయ్యారన్నది పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారికంగా ఆయన పదవిలో కొనసాగుతున్నప్పటికీ అధికారుల నుండి ఆయనకు సమావేశానికి పిలుపు ఎందుకు రాలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ సమాచారం అందించినా కూడా మండల్ మీట్ కు రాలేదా..? అన్నది తెలియాల్సి వుంది.

**డోలాయనంలో మైనార్టీలు:**

మైనారిటీ వర్గాల్లో ప్రాధాన్యతగా మారిన కోఆప్షన్ పదవిపై సంధిగ్ధత నెలకొనడంతో ఆ వర్గాల్లో గుబులు రికేత్తిస్తోంది. రాజీనామా ఆమోదించ బడలేదంటే ఆయననే కొనసాగిస్తారా.. లేక మరొకరికి అవకాశం ఇస్తారా.. అన్నది చర్చనీయాంశముగా మారింది. అధికారులు రెండు నెలలుగా నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని ఎటూ తేల్చుకోలేని పరిస్థితి ఎదురైందని ఆ వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ పదవికి రాజీనామా ఇచ్చిన దాఖలాలు లేవనే భావన మండల ప్రజల్లో కలుగుతోంది. బాలముని కోఆప్షన్ పదవికి రాజీనామా చేయడంపై ఆ పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. గతంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో 1983లో అప్పటి స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేపట్టిన మండల వ్యవస్థ ఏర్పాటునుండి ఇంతవరకు చాలామంది ఆప్షన్ పదవిని అనుభవించారు.

మండలాలు ఏర్పడి నాటి నుండి మొదటి కోఆప్షన్ సభ్యుడిగా అమీర్ బాష, ఆ తరువాత మహబూబ్ పీరా, అనంతరం ఇలియాజ్, ఫక్రుద్దీన్, కుళ్లాయప్ప, ఆ తరువాత చిన్న బాలముని లకు ఈ పదవి వరించింది. అయిదుగురు కూడా ఎన్నడు తన పదవికి రాజీనామా చేసిన దాఖలాలు లేవని అధికారుల రికార్డులు చెబుతున్నాయి. ఏది ఏమైనా ఈ సంధిగ్ధతను తేల్చి బాలముని కోఆప్షన్ సభ్యునిగా కొనసాగిస్తారా..? లేక మరో కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చి ఈ పదవిని భర్తీ చేస్తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.



## రైతు కుటుంబానికి ధైర్యం నింపిన గోనుగుంట్ల

**అనంతపురం ఫిబ్రవరి 25, మనం న్యూస్ :**

వైసీపీ దుర్మార్గపు ఆలోచనకి రైతు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం అత్యంత బాధాకరమని, బాధిత రైతును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ.ఇసుక తవ్వకాల్లో రైతులకు సంబంధించిన పొలాలను కూడా వదలకుండా దందా కార్యక్రమాలు చేస్తున్న వైసిపి నాయకులు, రైతు లక్ష్మీనారాయణ రెడ్డి చేతులు పట్టుకొని వేడుకున్న కనుకరించని అధికారులు పోలీసులు, చివరకు రైతు ఆయన పంట పొలాలని నాశనం చూడలేక ప్రాణాలు విడిచేకైనా వెనుకాడని ఒక రైతు, ఇది ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి దందా కార్యక్రమాలు అని అభివర్ణించారు. ఉప్పలపాడు కు చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి రైతు నిన్నటి దినం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేసిన అతన్ని మెరుగైన చికిత్స కోసం అనంతపురం సవేరా హాస్పిటల్ నందు చేర్చారు ఆయనను ఈరోజు హాస్పిటల్ నందు పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆయనకు నేనున్నానని నువ్వేం భయపడకు అని ధైర్యం తెలియజేస్తూ అన్ని విధాల ఈ పంట పొలాలకు అండగా ఉంటూ నీకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

## రైతు కుటుంబానికి ధైర్యం చెప్పారు : పరిటాల శ్రీరామ్

**అనంతపురం ఫిబ్రవరి 25, మనం న్యూస్ :**



ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ తోట దగ్గర అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని మనస్థాపం చెంది ఆత్మహత్యానికి పాల్పడ్డాడు, మెరుగైన వైద్య సేవల కోసం సవేరా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు, వారిని పరామర్శించి ధైర్యంగా ఉండమని చెప్పిన రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కుటుంబ సాధికార సారథుల బాధ్యత కీలకమైనది
- టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు.. వాటిపై దృష్టి పెట్టండి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి.. వైసీపీకి ఓటమి భయం చూపించాలి
- రూరల్ మండల నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచనలు

**అనంతపురం ఫిబ్రవరి 25, మనం న్యూస్ :**

రాప్తాడు నియోజకవర్గంలో గెలుపు లక్ష్యంగా పని చేయాలని రూరల్ మండల నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. పార్టీ గెలుపు కోసం ప్రతి 30కుటుంబాలకు ఒక కుటుంబ సాధికార సారధిని నియమిస్తున్నట్టు చెప్పారు. అనంతపురం రూరల్ మండలంలోని పోలింగ్ బూత్ నెంబర్ 68 నుంచి 84 వ పోలింగ్ బూత్ వరకు ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సునీత సమావేశమయ్యారు. అనంతపురం, అరవింద నగర్ లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సునీత కీలక సూచనలు చేశారు. కుటుంబ సాధికార సారధిని నియమించాల్సిన బాధ్యత మీదేనన్నారు. 30కుటుంబాల పరిధిలో నిత్యం జనం మధ్య ఉండే వారిని.. ఏమాత్రం స్వార్థం లేకుండా పని చేసే వారిని నియమించాలని పరిటాల సునీత సూచించారు. ఇందులో మహిళలు ఎక్కువ మంది ఉండేలా చూడాలని.. వారైతే మహిళా ఓటర్లతో మమేకమవుతారని అభిప్రాయపడ్డారు. కుటుంబ సారధి అన్నది పదవి కాదని.. అది వారి పై ఉంచే బాధ్యత అని సునీత తెలిపారు. బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు హౌస్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ కార్డు - ఓటర్ కార్డుతో అనుసంధానంపై దృష్టి



సారించాలని కొన్ని చోట్ల పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందన్నారు. అందుకే మీరు నిత్యం ఓటరు జాబితా పరిశీలించి.. నకిలీ ఓట్లు తీసేసే విధంగాను, పార్టీ సానుభూతిపరుల ఓట్లు చేర్చే విధంగా పని చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులంతా విబేధాలు, చిన్న చిన్న ఇబ్బందులు పక్కన పెట్టి సమన్వయంతో పని చేయాలని సూచించారు. పాపంపేట, విద్యారణ్య నగర్, రంగారెడ్డి కాలనీ, గణేష్ నగర్, బిందెల కాలనీ, ఉర్దూ స్కూల్, ఐస్ ఫ్యాక్టరీ, భాగ్యనగర్, ద్వారకా విల్లాస్, వీకే నగర్, బసవతారక నగర్, బళ్లారి రోడ్డు ప్రాంతాలలో పార్టీ కార్యక్రమాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఇదేం ఖర్మ లాంటి కార్యక్రమాల ద్వారా జనంలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే సోదరులు చేస్తున్నదౌర్జన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మీ కాలనీల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న విషయాన్ని ప్రజలకు చెప్పాలన్నారు. మరోవైపు నగరానికి సమీపాన ఉన్న కాలనీలు కావడంతో పట్టభద్రుల ఓట్లు అధికంగా ఉంటాయని.. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. రాంగోపాల్ రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. ప్రతి పట్టభద్రున్ని కలుసుకుని.. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని వివరించాలని పరిటాల సునీత ఆదేశించారు.

# పుట్టపర్తి టిడిపి టికెట్ బీసీలకే?





**పుట్టపర్తి ఫిబ్రవరి 25 మనం ప్రతినిధి**

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అత్యధికంగా బీసీల ఓటు బ్యాంకు కలిగి ఉంది. నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల ఇరవై వేలు ఓటర్ల లో సుమారు లక్ష 30 వేల ఓట్లు బిసి సామాజిక వర్గానివే.. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రధానంగా వడ్డెర, వాల్మీకి, కురుబ, యాదవ తదితర బీసీ కులాలతో పాటు బలిజ సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. బీసి ల అడ్డా గా ఉన్న పుట్టపర్తి అసెంబ్లీ టికెట్ గత నాలుగు పర్యాయాలుగా తెలుగుదేశం పార్టీ ఒకే సామాజిక వర్గానికి కేటాయిస్తోంది. అయితే పుట్టపర్తి నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న వడ్డెర్లు తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. అత్యధిక ఓటు బ్యాంకు కలిగి ఉన్న వడ్డెర సామాజిక వర్గం ప్రతి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టికెట్ విషయంలో దోబూచులాడుతూ చివరికి దక్కకుండా మోసపోతోంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత దక్కలేదని వడ్డెర సామాజిక వర్గం తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారని తెదేపా అధిష్టానం ఆలోచనలో పడింది. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ప్రధానంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి అసెంబ్లీ టిడిపి టికెట్ వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలని తెదేపా అధిష్టానం భావిస్తోంది!. వడ్డెర సామాజిక వర్గంతో పాటు వాల్మీకి, కురుబ, బలిజ సామాజిక వర్గాల నుంచి టిడిపి ఎమ్మెల్యే టికెట్ రేసులో ఉన్నారు. అయితే వాల్మీకి, కురుబ సామాజిక వర్గాలకి రాష్ట్రంలో మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయిస్తుండడంతో పుట్టపర్తి నియోజకవర్గం వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వడ్డెర సామాజిక వర్గం నుంచి ప్రధానంగా వడ్డే వెంకట్ పేరు పరిశీలనలో ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు చర్చించుకుంటున్నారు.

**వడ్డెర్ల టార్చ్ బేరర్ వడ్డే వెంకట్**

వడ్డే వెంకట్ తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా ఉన్నారు. వడ్డే వెంకట్ టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు తీసుకున్న క్షణం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు నిర్వహిస్తూ వడ్డెర స్థితిగతులపై అధ్యయనం చేస్తూ వారి సాధక బాధకలను తెలుసుకుంటూ వడ్డెర్లలో రాజకీయ చైతన్యం కలిగిస్తూ వారికి అండగా నిలుస్తూ వస్తున్నారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో 80 శాతానికి పైగా వడ్డెర్లు తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వడ్డెర్ల ప్రధాన హక్కులైన ఎస్టీ హెూదా, వడ్డెర కార్మికులకు పింఛన్ సౌకర్యం, ప్రమాద బీమా, క్వారీలలో హక్కులు, రాజకీయ ప్రాధాన్యత తదితర డిమాండ్లతో కూడిన డాక్యుమెంటరీని రూపొందించి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు గారికి అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర్ల ప్రధాన డిమాండ్లను చేర్చాలని పార్టీ అధికారంలోకి రాగానే అమలుపరచాలని వడ్డే వెంకట్ టిడిపి అధిష్టానాన్ని కోరారు. ఈ విషయమై నారా లోకేష్ బాబు గారు యువ గళం పాదయాత్ర సందర్భంగా చిత్తూరు జిల్లాలో వడ్డెర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని, రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయిస్తామని, వడ్డెర కార్మికులకు ప్రమాద బీమా, పింఛన్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఎస్టీ జాబితాలో చేర్చడానికి సత్యపాల్ కమిటీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. వడ్డే వెంకట్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ వడ్డెరలను ఏకతాటిపైకి తీసుకొని వస్తున్నారు... స్వాతంత్ర సమరయోధులు, రేనాటి వీరులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జనవరి 11న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల పేరిట ఘనంగా వారోత్సవాలు నిర్వహించడంలో వడ్డే వెంకట్ సఫలీకృతులయ్యారు. అంతేకాకుండా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా వడ్డే వెంకట్ పిలుపుతో వడ్డెర్లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ లను ముట్టడించారు. గత సంవత్సరంలో శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి లో పదివేల మందితో వడ్డే వెంకట్ వడ్డెర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించి వడ్డెర్ల ఐక్యత చాటుకున్నారు. వడ్డే వెంకట్ చేస్తున్న కృషితో వడ్డెర్లలో రాజకీయ చైతన్యాన్ని గుర్తించిన వైకాపా అధిష్టానం రాష్ట్రంలో వడ్డెర్లకు రెండు ఎమ్మెల్సీలను కేటాయించింది. వడ్డే వెంకట్ ఉన్నత విద్యాదికుడు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర మేధావులు, విద్యావంతులు, యువత సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిరుపేద వడ్డెర్లు రాళ్లు కొడుతూ ప్రమాదవశాత్తు గాయపడుతున్న వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారు మరియు అనారోగ్యం పాలవుతున్న నిరుపేద వడ్డెర్లకు ఆర్థికంగా సహాయం చేయడంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గం లో పలు దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నారు. ముఖ్యంగా వడ్డెర యువత ఉద్యోగాలలో రాణించాలని కానిస్టేబుల్, ఎస్సై పరీక్షల్లో రాణించాలని వారికి అనంతపురం జిల్లా కేంద్రంలో కోచింగ్ ఉచితంగా ఇప్పిస్తున్నారు. ఆర్థికంగా బాగా స్థిరపడిన వ్యక్తి కావడం, ఉన్నత విద్య అభ్యసించడం, సామాజిక స్పృహ కలిగిన వడ్డే వెంకట్ ప్రజా ప్రతినిధిగా ఉంటే అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉంటారని పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.



# వైసీపీ ఇసుక దాహానికి.. రైతులు ఆత్మహత్య చేసుకోవాలా

**రైతుల తోటల్ని కాపాడేందుకు.. ఎంత వరకైనా వెళ్తాం**

**నీతి వ్యాఖ్యలు చెప్పే ఎమ్మెల్యే చిత్రావతిలో గుడ్ మార్నింగ్ చేయాలి**

**రైతు ఆత్మహత్యాయత్నం ఘటనపై తీవ్రంగా స్పందించిన పరిటాల శ్రీరామ్**

**కిమ్స్ సవేరా ఆసుపత్రిలో బాధితునికి పరామర్శ.. ఉప్పలపాడు గ్రామానికి వెళ్లిన శ్రీరామ్**

**రైతు ఆత్మహత్యాయత్నం ఘటనపై సీఎం జగన్ స్పందించాలి**





**అనంతపురం, ఫిబ్రవరి 25 మనం ప్రతినిధి :**

వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీకి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిగుబ్బ మండలం ఉప్పలపాడుకు చెందిన రైతు లక్ష్మీనారాయణ రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించారు. గ్రామంలోని చిత్రావతి యేటిగట్టుపై పొలం సాగు చేసుకుంటుండగా.. గత కొన్ని రోజులుగా ఇక్కడ ఇసుక తవ్వకాలు భారీగా జరుగుతున్నాయి. యేటిని దాటి గట్టును కూడా తవ్వేస్తున్నారు. దీంతో రైతుల బోర్లన్నీ మూసుకునిపోతున్నాయి. దీనిపై స్థానిక రైతు లక్ష్మీనారాయణ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసినా.. తవ్వకాలు చేయవద్దని వేడుకున్నా వినలేదు. దీనికి తోడు పోలీసుల ద్వారా తనని అడ్డుకుంటున్నారని ఆవేదన చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో బాధితున్ని అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న శ్రీరామ్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి బాధిత రైతును పరామర్శించారు. గ్రామంలో ఇసుక తవ్వకాలు గురించి నారాయణరెడ్డి శ్రీరామ్ కు వివరించారు. వెంటనే శ్రీరామ్ స్థానిక నాయకులతో కలసి ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి వెళ్లారు. ఇసుక తవ్వకాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులు అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని ఏకరవు పెట్టారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ఇసుక తవ్వకాలకు 2. 5మీటర్ల వరకు అనుమతి ఇస్తుందని.. కానీ ఇక్కడ మాత్రం 30 నుంచి 50అడుగుల వరకు తవ్వారన్నారు. ఇది చాలదన్నట్టు రైతుల పొలాల మీద వచ్చి బోర్లు పూడిపోయే విధంగా తవ్వకాలు చేస్తున్నారన్నారు. దీనిపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తే.. పోలీసుల ద్వారా బెదిరించడం, వారిపై దాడులకు కూడా యత్నిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే అనుచరులుగా ఉన్న ముదిగుబ్బ నారాయణ రెడ్డి, కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, తాడిమర్రి భువనేశ్వర్ రెడ్డి, డీ.చెర్లోపల్లి చల్లా కిష్టప్ప ఆధ్వర్యంలో ఇలాంటి అక్రమాలన్నీ జరుగుతున్నాయని ఆరోపించారు. వీరికి మానవత్వం, కనికరం లేకుండా వ్యవహరిస్తారనే వారిని పెట్టుకున్నారన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి నీతి వ్యాఖ్యాలు చెప్పే సీఎం జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి దీనిపై స్పందించాలన్నారు. కేతిరెడ్డి నగరంలో గుడ్ మార్నింగ్ లు చేస్తూ ఇళ్ళముందు మెటికలు, బండలు కూల్చి వేయిస్తుంటారని.. మరి అలాంటి ఎమ్మెల్యే ఇక్కడ జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించరా అని నిలదీశారు. చిత్రావతి నదిలో గుడ్ మార్నింగ్ చేసి ఎంత అక్రమంగా తవ్వారో లెక్కలు తీయాలన్నారు. రైతు ఆత్మహత్యాయత్నం ఘటనపై సీఎం జగన్ విచారణ చేయించి.. ఇసుక తవ్వకాలు ఆపాలన్నారు. లేని పక్షంలో మేము ఇక్కడ నిలబడి ఇసుక తవ్వకాలను అడ్డుకుంటామని.. రైతులకోసం చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకైనా వెనుకాడే ప్రసక్తే లేదని.. ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. ఇక్కడ ఇంత ఇసుక తవ్వుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అసలు ఎక్కడా కాటాలు కూడా లేవన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కచ్చితంగా వీటి లెక్కలు తీస్తామని.. అప్పుడు తిన్న సొమ్మంతా ఆస్తులు జప్తు చేసైనా వసూళ్లు చేస్తామని హెచ్చరించారు.

